
ప్రజాశక్తి
శనివారం 1 ఫిబ్రవరి 2025 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మార్క్సిస్టుల 'మహా' పండుగ..!



- నేటి నుంచి సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు
- 'సింహపురి'లో అరుణకాంతులు
- నెల్లూరు చేరుకున్న ప్రతినిధులు
- ఐదు ప్రచార జాతాలకు స్వాగతం
- నేడు ప్రారంభ సభ
- నగరానికి చేరుకున్న ఎం.ఎ బేబి, రాఘవులు



నగరంలోని హరనాథపురంలో అరుణకాంతులు వెదజల్లుతోన్న దృశ్యం

.కమ్యూనిస్టుల ప్రజా పోరాటాల కేంద్రం నెల్లూరు నగరం సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు సంసిద్ధమైంది. నేటి నుంచి మూడు రోజులు ఘనంగా నిర్వహించనున్నారు.. మాగుంట లేవుట్‌లోని సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్)లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం బేబి ప్రారంభించనున్నారు. నెల్లూరు నగరం అరుణతోరణమైంది. ప్రతి నోటా సిపిఎం మహాసభల ఊసులే. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు నగరం చేరుకున్నారు. ప్రతినిధులు, ముఖ్య అతిధులు నగరానికి చేరుకుంటున్నారు. రాష్ట్రంలోని ఐదు ఉద్యమ కేంద్రాల నుంచి ప్రారంభమైన జాతాలు శుక్రవారం రాత్రి నగరానికి చేరుకున్నాయి. ప్రతినిధుల సభా ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుంది. నగరంలోని సిపిఎం ప్రచారం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

దక్షిణ భాతర కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ రథ సారథి, పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భారత కమ్యూ నిస్టు పార్టీ (మార్క్సిస్టు) 27వ రాష్ట్ర మహాసభలకు నెల్లూరు నగరం సర్వాంగ సుందరంగా తయారైంది. నెల్లూరు నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా మహాసభల సందడి కనిపిస్తోంది. "ఇంటికో మనిషి... ఊరుకో బండి..నెల్లూరు తరలిరండి" అనే నినాదంతో ప్రదర్శన, బహిరంగ సభల విజయవంతానికి సిద్ధమయ్యారు. మూడు రోజులు ప్రతినిధుల సభ నిర్వహించే మాగుంట లేవుట్‌లోని అనిల్‌గార్డెన్ వద్ద ఏర్పాట్లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పి. మధు. వెంటేశ్వర్లు పరిశీలించారు. ప్రతినిధులకు . భోజనం, వసతి, రవాణా, వైద్యం అన్ని విషయాలను దగ్గరుండి చూస్తున్నారు. ప్రతినిధుల సభ వేదికను ప్రత్యేకంగా తయారు చేశారు. భారీ ఎల్ఇడి స్క్రీన్లు ఆకర్షణగా ఉంది. పుచ్చపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య నిలువెత్తు ఫ్లెక్సీలతోపాటు, సీతారాం ఏచూరి చిత్రం స్క్రీన్‌పై ఉండేలా చేశారు. మరోవైపు ఏఎంఎస్ నంబూద్రిపాద్, బుద్దదేవ్ బట్టాచార్య, పొటోలు పెట్టారు. ప్రతినిదుల సభ వద్ద కేరళ తరహా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వాగత ద్వారాలు అటు , ఇటు జాతీయ, రాష్ట్ర నాయకులు చిత్ర పటాలు ఉంచారు. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు నగరానికి చేరుకున్నారు. నగరంలోని వారికి 12 చోట్ల వసతి ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్‌లో వలంటీర్లను ఏర్పాటు చేసి స్వాగతించనున్నారు. మహాసభల్లో ప్రతినిధులకు సేవలందించడానికి సుమారు రెండు వందల మంది వలంటీర్లను సిద్ధం చేశారు. రాష్ట్రంలోని ఐదు కేంద్రాల నుంచి ప్రారంభమైన జాతాలు శుక్రవారం రాత్రి అనిల్‌గార్డెన్ వద్దకు చేరుకున్నాయి. ఆహ్వాన సంఘం స్వాగతం పలికింది. ముఖ్య అతిధులు, కేంద్ర నాయకులు, ప్రతినిధులకు చక్కటి ఆతిథ్యం ఇచ్చేలా ఇప్పటికే నగరంలోని ప్రధాన హోటళ్ల, అపార్ట్‌మెంట్లు, మీటింగ్ హాల్ సిద్ధం చేశారు.



సీతారాం ఏచూరి నగర్ (అనిల్ గార్డెన్)లో ప్రతినిధుల కోసం సిద్ధమైన భారీ ఎల్ఇడి స్క్రీన్ వేదిక

జల్ జీవన్ మిషన్ పనులపై 'ఆనం' సమీక్ష



మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి నెల్లూరు

ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్నారు. గ్రామీణ వ్యవస్థకు మెరుగులుదిద్దుతూ, తాగునీటి సౌకర్యాన్ని విస్తతపరిచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పంగా మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు కేంద్రప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులను సద్వినియోగం చేసుకోలేదని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 10 నుంచి 15శాతం ఇళ్లకు కూడా కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన జల్‌జీవన్ పనులను రద్దుచేసి కొత్త డిపిఆర్‌లు తయారుచేసి ప్రతి ఇంటికి నీరు అందించేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి చెప్పారు.మరో మూడేళ్లలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు చెప్పారు. అమతధార-2 పేరుతో ఉమ్మడి నెల్లూరు

చెత్త సేకరణ వృత్తిదారులను గుర్తించాలి
2లో

ప్రజలను మోసం చేస్తున్న టిడిపి
6లో

నేటి నుంచే మహా సంబ్రంభం..
8లో

ఉపాధ్యాయురాలు సులోచనకు సన్మానం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు డిపిఇపి పాఠశాలలో ఉపాధ్యా యురాలుగా పనిచేయుచున్న కామేపల్లి సులోచన శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి 2 మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైందన్నారు. దానికి తగినట్లుగానే ఉపాధ్యాయులు వత్తి నిర్వహణ కొనసాగించాల న్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి- 1 రవి కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుని మార్చేది విద్య ఒక్కటేనన్నారు.ఉపాధ్యాయ వత్తిలో కొనసాగటం అదృష్టం అన్నారు. సులోచన శేష జీవితం సుఖంగా సాగిపోవాలని ఆకాంక్షించారు.బిటిఏ ఉపాధ్యాయ సంఘం తరఫున కల్లగుంట మోహన్‌రావు సంఘమహేంద్రా వెంకట్రావు దేపూరి శివన్నారాయణ ఒలేటిమాల కొండయ్య శ్యామ్యూలు శ్రీనివాసులు పాల్గొన్నారు. యూటీఎఫ్ తరఫున మాధవరావు హనుమంతు రావు ఎస్ టి యు తరఫున పాల్ జాన్సన్ రవికుమార్ ఏపిటిఎఫ్ తరఫున ప్రసాదరావు వెంకటరత్నం ఉన్నారు.



ఉపాధ్యాయురాలు సులోచనను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మార్క్సిస్టుల మహా పండుగ..!

మొదటి పేజీ తరువాయి

నగరం అరుణశోభితం..!

నెల్లూరు నగరం అరుణశోభితమైంది... అటు నుంచి ఇటు...ఇటు నుంచి అటు ఎటూ చూసినా ఎర్రకాంతులు చిమ్ముతున్నాయి.. 47 సంవత్సరాల తరువాత నెల్లూరు నగరంలో జరుగుతోన్న సభలు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అహోరాత్రులు కష్టపడ్డారు. . నగరంలో ప్రధాన కేంద్రాలు, కూడళ్లు సిపిఎం ప్లెక్సీ, తోరణాలు, హోర్డింగ్‌లతో దర్శనమిస్తున్నాయి. నెల్లూరు రైల్వే స్టేషన్, బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్, బోసుబొమ్మ, సుందరయ్య బొమ్మ, అంబేద్కర్ బొమ్మ, మద్రాసు బస్టాండ్, ఆర్‌టిసి, మాగుంట విగ్రహం, వేదాయపాళెం. అన్నమయ్య సర్కిల్, బెజవాడ గోపాల్‌రెడ్డి, వెంటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డికాలనీ, పడుగుపాడు కేంద్రాలతోపాటు నగరంలోని ప్రదాన కూడళ్లు ఎరుపెక్కాయి.. స్థానిక హరనాథ్‌పురం సెంటర్‌లో సిపిఎం నాయకులు, కాయం శ్రీనివాసులు నేతృత్వంలో ఏర్పాటు చేసిన స్వాగత ఏర్పాట్లు కూడలిలో అరుణకాంతులు చిందుతున్నాయి. జిల్లా వ్యాపితంగా కావలి, ఆత్మకూరు, ఉదయగిరి,కందుకూరు, బుచ్చిరెడ్డిపాళెం,తోపాటు అన్ని కేంద్రాల్లో మహాసభల హడావుడి నెలకొంది. బాలాజీ నగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయం విద్యుత్ దీపాలతో వెలిగిపోతోంది. ఈ ప్రాంతంలో గోడరాతలు ప్రత్యేకం ఆకర్షణగా నిలిచాయి.కార్మికులు, కర్షకులు, తమ ప్రాంతాల్లో ప్రత్యేకంగా మహాసభల తోరణాలు, జెండాలతో నింపుతున్నారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డులోని చేపల మార్కెట్ కార్మికులు తమ ప్రాంతానికి పార్టీ పతాకాలతో నింపారు. స్థానిక హరనాద్‌పురం సెంటర్‌లో ఏర్పాటు చేసిన తోరణాలు నగరవాసులను అబ్బురపరుస్తున్నాయి. ప్రత్యేక క్రేన్లు ఏర్పాటు చేసి ఎర్రతోరణాలతో గొడుగులా తయారుచేశారు. శుక్రవారం రాత్రికి నగరం మంతా ప్రచారం పూర్తి చేసుకుంది. ఎర్రతోరణాలు, బ్యానర్లు, ప్లెక్సీలు, ఆర్చీలతో నిండిపోయింది. మహిళలు, యువత, పిల్లలు, అందరూ మహసభల ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. ప్రతినిదుల సభా వేదికను అందంగాముస్తాబు చేశారు. సిపిఎం రాష్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు దగ్గరుండి పరిశీలించారు. ప్రతినిధులకు మంచి అనుభూతిని పంచేలా ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేసింది.

నేడు సభలు ప్రారంభం...!

నెల్లూరు నగరంలో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను శనివారం ఉదయం 9 గంటలకు మాగుంట లేఅవుట్‌లోని అనిల్ గార్డెన్ (సీతారాం ఏచూరి) నగర్‌లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి ప్రారంభించనున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారులు 24 గంటలు కష్టపడి స్థూపం తయారుచేశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రారంభ సభకు నగరంలోని ప్రముఖులు, ఇతర రాజకీయపార్టీల నాయకులను ఆహ్వానించారు. కేరళ నుంచి వచ్చిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబికి చెన్నయ్ విమానాశ్రయంలో ఆహ్వాన సంఘం స్వాగతం పలికింది. అర్‌అండ్‌బి అతిథి గృహానికి చేరుకున్నారు.. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు నగరం చేరుకున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ నుంచి పరిశీలకులుగా అరుణ్‌కుమార్, డాక్టర్



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామకృష్ణపైచర్యలు తీసుకోవాలి

పజాశక్తి-కందుకూరు : రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవిపై సస్పెండ్ అయిన జడ్జి రామకష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ఈ మేరకు పట్టణం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉండవల్లి శ్రీదేవిపై జడ్జి రామకష్ణ ఉపయో గించిన పదజాలంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. ఎస్ఐ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు బద్దిపూడి సంజీవరావు , కార్యనిర్వాహక కార్యదర్శి గౌడపేరు ప్రసాదరావు , కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర బాబు, మండల నాయకులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనులపై ఆనం' సమీక్ష



మొదటి పేజీ తరువాయి

జిల్లాలో రూ. 8400 కోట్లతో ప్రజల దాహార్తి శాశ్వతంగా తీర్చడానికి బహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కేశవ్, ఆర్‌డబ్ల్యుఎస్, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, నెల్లూరుమున్సిపల్ పబ్లిక్‌హెల్త్. పంచాయతీరాజ్ ఎస్ఇలు వెంకటరమణ, వెంకటరమణారెడ్డి, రాధాకష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్, మోహన్, అశోక్ కుమార్, జడ్పీ సీఈవో విద్యారమ, %ణజుూ% రమేష్ నాథ్, ఆత్మకూరు ఆస్పత్రి సూపరెంటెండెంట్ శేషరత్నం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పట్టువస్త్రాలు సమర్పణ



ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పెద్ద బజారులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. ఎంఎల్‌ఎ ఇంటూరి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్యుల కు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మురారిశెట్టి సుధీర్, కోత్తూరి వెంకట సుధాకర్, కోట నరసింహం, కోటా కిషోర్, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ళ వేణు, తాతా లక్ష్మీనారాయణ, కాకుమాని ప్రవీణ్ ఉన్నారు.

వాసవి క్లబ్ లెజెండ్స్ ,

వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో

వాసవి క్లబ్ లెజెండ్స్ ,వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా కందుకూరు వాసవి గ్రంథాలయంలో అమ్మవారికి పూలమాలలతో నివాళులర్పించి తదుపరి గోశాలలో గోవులకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షులు చీదెళ్ళ.కష్ణ ,కోశాధికారి విజయ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు నారాయణ సుకన్య, సెక్రటరీ పేరూరి లలిత కుమారి, జోన్ ఛైర్మన్ కొత్తూరు నటరాజ్ కుమారి, రీజియన్ ఛైర్మన్ కోట వెంకటేశ్వర్లు ఉన్నారు.

క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించాలి : ఆర్‌టిఒ



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు,వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-కందుకూరు

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ లో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి మానవతా దక్పథంతో బాధితులకు సహకారం అందించాలని ఆర్ టి ఓ టీవీఎన్ లక్ష్మి వైద్యశాల సిబ్బంది, ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. కోటారెడ్డి హాస్పిటల్ , అజ్మల్ హుస్సేన్ నర్సింగ్ హోమ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించి వాల్ పోస్టర్లను అంటిం చారు.మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన గంటలోపు క్షతగాత్రులకు సహాయం చేసిన వ్యక్తినీ 'గుడ్ సమరిటన్' గా గుర్తించి ప్రభుత్వం నగదు రూ.5000 ప్రోత్సాహకం ఇస్తుందన్నారు. ఏరియా హాస్పి టల్ సూపరింటెండెంట్ .ఎం. శకుంతల, నెల్లూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ మల్లికార్జున్ రెడ్డి, రవాణా శాఖ, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను అంటిస్తున్న లక్ష్మి

బాలకృష్ణకు పద్మ భూషణ్ పురస్కారం

తెలుగు ప్రజలకు గర్వకారణం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

తెలుగు చిత్ర పరిశ్రమలో గర్వించదగ్గ నటుడుగా పేరు తెచ్చుకున్న వ్యక్తి నందమూరి బాలకష్ణ అని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాలకష్ణకి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లోని అన్న క్యాంటీన్ వద్ద టిడిపి నాయకులు నందమూరి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఇంటూరి నాగేశ్వ రావు హాజరై కేక్ కట్ చేశారు. బాలకృష్ణ కళలు, రాజకీయ, సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్నారని కొనియాడారు. బాలకష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన సందర్భంగా రెండు రోజులపాట అన్న క్యాంటీన్లో భోజన సదుపాయాలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ కమిటీ కన్వీనర్ పిడికిటి వెంకటేశ్వర్లుని ఎంఎల్‌ఎ సన్మానిం చారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, కందు కూరు పట్టణ మాజీ అద్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీని వాసరావు, పిడికిటి రఘునాధరావు ,చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-కావలి.

కావలి జనతా పేటలోని ఆంధ్రకేసరి ప్రాథమిక ఉన్నత పాఠశాలను డి గ్రేడ్ (6,7,8 తరగతులను తీసివేసే) ఆలోచనను మానుకొని హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం విద్యా ర్థులతో కలిసి స్కూల్ వద్ద ఆందోళన చేశారు. హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తల్లిదండ్రులు స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆంధ్ర కేసరి స్కూలును హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్కూలు పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి స్కూలును హైస్కూల్‌గా అప్ గ్రేడ్ చేసి స్కూల్ అభివృద్ధికి ప్రభుత్వాధికారులు పాటుపడాలని అన్నారు. మరి కొంతమంది తల్లిదండ్రులు మాట్లాడుతూ.... 71 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆంధ్ర కేసరి స్కూలును డి గ్రేడ్ చేయడం సరికాదని తక్షణమే హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ, హై స్కూల్ మాత్రమే ఉండాలని ప్రభుత్వం తెచ్చిన జీఓను ఆంధ్రకేసరి స్కూలుకు మినహాయించాలని అన్నారు. మొత్తం స్కూల్ విద్యార్థులు 500 పైగా ఉన్నారని, 6 7 8 తరగతి విద్యార్థులు 180 మందికి పైగా ఉన్నారని హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తే మరింత మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఐదవ తరగతి తర్వాత 60 మంది విద్యార్థులు ఉంటే హై స్కూల్‌గా అప్ గ్రేడ్ చేయొచ్చని జీఓ ఉన్నా ఇక్కడ 180 మంది విద్యార్థులు ఉన్నా కూడా హైస్కూల్ గా ఎందుకు అప్ గ్రేడ్ చేయరని ప్రశ్నించారు. స్కూలుకి అతిదగ్గరలో మున్సిపాలిటీ స్థలం రెండు ఎకరాలకు పైగా ఉందని అందులో ఆంధ్రకేసరి హై స్కూల్ ని నిర్మాణం చేయవచ్చని అధికారులకు సూచించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువు కోవడానికి అనుకూలంగా ఉండే ఈ స్కూలుని డీ గ్రేడ్ చేయడం అన్యాయమన్నారు. 6 7 8 తరగతి లను తొలగించడం వలన, దగ్గర్లో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం వలన, అధిక భారంతో ప్రయివేట్ స్కూళ్లను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం కూడా ఉందని అన్నారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఏఓ సూర్య నారాయణసింగ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు విశ్వమోహన్, మధు, ధీరజ్, మాధురి, సుమతి, ధనమ్మ, అరుణ, పద్మ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి

బుచ్చిలో వైసిపికి భారీ షాక్. మల్లారెడ్డి టిడిపిలో చేరిక.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం.

నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఎన్నిక సమయం దగ్గర పడే కొద్దీ వైసీపీ పార్టీకి మండలంలో భారీ షాక్ తగిలింది. ఈనెల 3వ తేదీన జరిగే బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ వైస్ చైర్మన్‌ల ఉప ఎన్నికల్లో భాగంగా ఎలాగైనా సరే విప్ జారీ చేసి వైసీపీ వైస్ చైర్మన్ ల పదవులను సొంతం చేసుకోవాలని చూసింది. ఇలాంటి సమయంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు రాజకీయ ఎత్తులతో వైసిపికి భారీ షాక్ ఇచ్చారు. వైసిపి కౌన్సిలర్ల వలసలు చూశాక నిన్నటి దాకా విప్ జారీ పై హడావుడి చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న శిబిరం ఢీలా పడి పోయింది. వైసిపి సీనియర్ నాయకులు, పట్టణ వైసిపి కన్వీనర్ టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, 10 వార్డు కౌన్సిలర్ బెళుం మల్లారెడ్డితో పాటు సీనియర్ నాయకులు చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కంఠం నరసింహులు, ఆర్కే రవి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ విషయం వైసిపి శిబిరంలో కలవరం రేపింది.



హంసవేణి కి ఘన సత్కారం!

ప్రజాశక్తి- కావలి.

కావలిమండల పరిషత్తుకార్యాలయం లో శుక్రవారం 2025 జనవరి 26 న జిల్లాస్థాయిలో విధుల నిర్వహణలో ఉత్తమ ఉద్యోగిగా అవార్డును పొందిన బి.హంస వేణి (జూనియర్ సహాయకులు) ని ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి శ్రీదేవి. ఇన్చార్జి విస్తరణాధికారి అబ్దుల్ సమద్ పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ సహాయకులు సత్యనా రాయణ,కార్యాలయ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ఎంఎల్ఎకు ఆహ్వానం

ప్రజాశక్తి-కావలి

శాసన సభ్యులు డీ.వీ. కృష్ణా రెడ్డిని, జిల్లా బి.సి.సంక్షేమాధికారులు మర్యాద పూర్వకంగా కలుసుకొని, రాష్ట్ర వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ డెరైక్టర్ సహాయ సహకారాలతో సంక్షేమ శాఖ అధికారి సౌజన్యంతోఎస్.ఆర్. శంకరన్ రిసోర్స్ సెంటర్ ను ప్రభుత్వ బి. సి బాలురవసతి గృహం నెం 1 వెంగళ్ రావు నగర్ కావలిలో ప్రారంభోత్సవానికి శుక్రవారం ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమం గురించి తెలియ చేస్తు, ప్రభుత్వం ఆధునిక ప్రపంచంలో ఇంటర్నెట్ అందించిన అవకాశాలను అందిపుచ్చుకొని డిజిటల్ కంటెంట్ సౌజన్యంతోప్రభుత్వ వసతి గృహ విద్యార్థులు ముఖ్యంగా 9, 10 వ తరగతి విద్యార్థులు పఠనాశక్తిని పెంపొందించు కోవాలన్నారు. పాఠ్యాంశములపై మరింత, పట్టును పెంచడానికి, మనో వికాసానికి, వ్యక్తిత్వ వికాశానికి దోహదం చేయుటకు కీర్తిశేషులు విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ పేరుపై ఏర్పాటు చేసిన ఎస్.ఆర్.శంకరన్ రిసోర్సెంటర్‌ను ప్రారంభించారు. త్వరలో ప్రారంభోత్సవ తేదీని తెలియ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కావలి డివిజన్ సహాయ బి. సి సంక్షేమాధికారి ఎం. రవికుమార్, (ఎఫ్ఏసీ) విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్. బాషా, సంక్షేమాధి కారులు, ఎం. జయరామయ్య, బి.కె.చలపతి రావు, బి. శ్రీకాంత్‌లు శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



ఎంఎల్ఎకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం



చిన్నారులతో మాట్లాడుతున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-కోవూరు

పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీఓ జ్యోతి అన్నారు. కోవూరులోని నందలగుంటలోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రతి నెలా 10వ తేదీలోగా ప్రతి విద్యార్థికీ సంబంధించిన ఎత్తు బరువును తూచి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావం చూపాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పోష కాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

సమాజాభివృద్ధిలో చదువే కీలకం

ప్రజాశక్తి-కోవూరు

సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే ప్రధాన ఆయుధమని, ప్రతి విద్యార్థీ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు ఎన్. విజయభారతి పేర్కొన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ప్రత్యేకంగా పలు విషయాలపై చర్చించారు. పాఠశాలలో విద్యార్థినులకు కావాల్సిన ప్రధానమైన మౌలిక వసతులు ఉన్నాయా ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంది.. మిమ్మల్ని ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా పాఠశాలలకు సక్రమంగా వస్తున్నారా.. ఉపాధ్యాయులు చెప్పే విషయాలు మీకు అర్థం అవుతున్నాయా.. మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉంది.. తాగునీరు ఉందా అనే విషయాలను విద్యార్థుల ద్వారా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె ఈ పాఠశాల పిఎంశ్రీ పథకంలో ఉందని, ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు పూర్తిగా నిర్దేశించిన వాటికి వ్యయం చేసేలా చూడాలన్నారు. అనంతరం ఆటల్ టింకరింగ్ ల్యాబ్లోనూ, పాల్ ల్యాబ్లోనూ విద్యార్థులతో ఆమె ప్రత్యేకంగా చర్చించారు. క్రీడా ప్రాంగణం ఉందని, దానికి తగ్గట్టుగా క్రీడలు ఆడుతున్నారా అనే విషయాలను కూడా ఈ సందర్భంగా కమిషన్ సభ్యురాలు ఆరా తీశారు. దాదాపు రెండు గంటల పైగా ఈ పరిశీలన సుధీర్ఘంగా కొనసాగింది. పాఠశాల ఆఫీస్లో కూడా సరైన వాతావరణం లేదని, పారిశుధ్యం పరిస్థితి కూడా సక్రమంగా లేదని పరిశీలనలో గుర్తించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణికి పలు సూచనలు ఇచ్చారు. మరలా తాను ఆకస్మికంగా వస్తానని, ఈ లోగా పాఠశాల అనుకున్న విధంగా మారాలన్నారు. 700 మంది పైగా విద్యార్థినులు ఉంటే వారికి తగ్గట్టుగా మరుగుదొడ్లు లేవని, ఈ సందర్భంగా పరిశీలనలో గుర్తించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి విద్యార్థికి అందజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.



మాట్లాడుతున్న విజయభారతి

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం 1 ఫిబ్రవరి 2025

బహిరంగ సభకు తరలిరావాలని పిలుపు

జిల్లాలో పలుచోట్ల సిపిఎం నాయకుల బైక్ ర్యాలీలు, విస్తృత ప్రచారాలు


ఆత్మకూరులో...


బుచ్చిలో...


కోవూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మ కూరు నాగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఎం నాయకులు సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు నగరంలో రాష్ట్ర మహాసభలు 1వ తేదీ నుండి ప్రారంభమై 3వ తేదీన భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభతో ఈ మహాసభలు ముగుస్తాయని తెలిపారు. ఈ సభను ఆత్మకూరు నియోజకవర్గం ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నాగయ్య, నాగేంద్రలు మాట్లాడుతూ నెల్లూరుజిల్లా అంటేనే ఉద్యమాల పురిటి గడ్డ అని, అటువంటి నెల్లూరులో జరిగే రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమం, సామాజిక న్యాయం సాధన కోసం సిపిఎం రాష్ట్ర మహాసభలలో చర్చించనున్నట్లు వారు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఆత్మకూరు నాగయ్య, టౌన్ కమిటీ సభ్యులు ఎం నాగేంద్ర, సిపిఎం నాయకులు పేమల వెంకటయ్య, సాలారుద్దీన్, మహబూబ్‌బాషా (ఓల్గా టైలర్) ఎ.అశోక్, కోడూరు ప్రసాద్, టంగుటూరు బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరులో జరగనున్న 27వ సిపిఎం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దేశంలోనే కాకుండా రాష్ట్రం లోనూ మతోన్మాద శక్తులను ఎదుర్కోవడానికి ఈ రాష్ట్ర మహాసభలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని దామరమడుగు నుండి ఆ పార్టీ ఆటో, బైక్ ప్రచారం మొదలుపెట్టారు. ప్రచార భేరిని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలు చేశాయని ఆ వాగ్దానాలు నెరవేర్చాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే విధంగా ఈ మహాసభల్లో పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. సోమవారం 3న ఆత్మకూరు బస్టాండ్ నుంచి విఆర్ కళాశాల వరకు భారీ ప్రదర్శన జరుగుతుందని, అదేవిధంగా విఆర్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనకు, బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, నాయకులు గరికిపాటి సురేష్, పుత్తేటి మల్లికార్జున, రేకులకుంట అంకయ్య, విస్సా మునిస్వామి, కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులు, షేక్ జానీబాషా, దత్తశ్రీ కోటయ్య, కొమి శ్రీనివాసులు, కన్నయ్య రత్తయ్య, జానకి రామయ్య, ప్రభాకర్, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోవూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మహిళా నాయకురాలు జక్కా శేషమ్మ వవ్వేటి సుబ్బారెడ్డి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ కోవూరు పట్టణంలోని మైథిలీ సెంటర్, మందబయలు సెంటర్, బజార్ సెంటర్, తదుపరి పాటూరు గంగవరం, పోతిరెడ్డిపాలెం సాలుచింతల, పడుగుపాడు, తదితర గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. మహాసభలో మూడు రోజుల పాటు జగన్ ఉన్నాయని ఈ మహాసభలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, బృందాకరాత్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు, కేంద్ర కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక ప్రజా సమస్యలపై చర్చ చర్చ జరిగి పోరాటాలకు కల్పన ఇవ్వనున్నారని తెలియజేశారు. అనంతరం మూడో తేదీ సాయంత్రం మూడు గంటలకు ఆత్మకూరు బస్టాండ్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు బహిరంగ సభ జరుగునుందని ఈ సభకు ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, బుజ్జియ్య, సుబ్బారావు, రమణయ్య, వెంకటేశ్వర్లు, భాస్కర్, రమేష్, విజయకుమార్, సర్దార్, గోవర్ధన్, సురేష్, కాలేషా, హరి, మోహన్, జానకిరాం, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను 27వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, దేశంలో రాజకీయ పరిస్థితుల్లో, నిరుద్యోగం, దారిద్యం, అధిక ధరలు ఉన్నప్పుడు ఈ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం ప్రజలపై భారం వేశారని, విద్యుత్ ఛార్జీలు పెంచారని, ఎపి ప్రజలు ఏరికోరి ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఆరు ఏడు మాసాలు జరిగిన ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేక పోతుందని తెలియజేశారు. నెల్లూరులో జరిగే మహాసభలో ఎఎస్‌పేట గ్రామం నుంచి, మండలం నుంచి భారీగా తరలి రావాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గయాజ్, దిలియాజ్, సలాం, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా పుస్తక ప్రదర్శన


ప్రజాశక్తి-నెల్లూరు

విఆర్ కళాశాల గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి జరుగుతోన్న సింహపురి పుస్తక ప్రదర్శనకు శుక్రవారం విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో తరలొచ్చారు. విజయవాడ బుక్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పుస్తక ప్రదర్శనకు మంచి స్పందన లభిస్తుంది. ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగే ఈ పుస్తక ప్రదర్శనను పుస్తక ప్రియులందరూ ఉపయోగించుకోవాలని విజయవాడ బుక్ సొసైటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో దొంగ బాబాలు చేసే మోసాలు నుండి ప్రజలలోసైన్స్ దృక్పథం పెంచడానికి ఇమేజిక్ షో నిర్వహించారు. అందులో భాగంగా బురిడీ బాబాలు, గాజు పెంకుల గారడీల మోసం వెనుక ఉన్న సైన్స్ కోణాన్ని జెవివి సభ్యులు ప్రత్యక్షంగా గాజు పెంకులపై నడిచి చూపించారు. ఇందులో చంటి బిడ్డతో మహిళ గాజు పెంకులపై నడిచి సైన్స్ కోణాన్ని విద్యార్థులకు, ప్రజలకు తెలియజేయడం అకట్టుకుంది. బాబాలు చేసే ఎన్నో మోసపూరిత మైన గారడీల వెనుక కేవలం సైన్స్ మాత్రమే ఉంటుందని జెవివి సభ్యులు తెలిపారు. ప్రజలు అలాంటి గారడీలు నమ్మి మోసపోకూడదనే ముఖ్యోద్దేశమని తెలిపారు. అనేక మేజిక్ షోలు నిర్వహించారు. అందులో కూల్‌డ్రింక్స్, ఫైర్, తాడు ట్రిక్స్ ప్రదర్శనతోపాటు విజ్ఞాన పాటలుపాడి ప్రజల్లో సైన్స్ చైతన్యానికి పిలుపునిచ్చారు.

ఆరుద్ర సాహిత్య వేదికపై... కామ్రేడ్ జక్కా వెంకయ్య 'ఉద్యమ పథంలో నేను' పుస్తకాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అమరవీరులు పోరాట యోధులు పుస్తకాన్ని మంతెన సీతారామ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్రం కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ.. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు కూడా పేద కార్మిక వర్గాల కోసమే పని చేస్తుందని సందేశమిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు


పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న వి శ్రీనివాసరావు, తులసీదాస్, డి.రమాదేవి, తదితరులు


పుస్తకాలను పరిశీలిస్తున్న విఎస్ఆర్, లక్ష్మయ్య

కావలికి చేరిన విశాఖ ఉక్కు ప్రచార జాతా

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా విశాఖలో ప్రారంభించిన "విశాఖ ఉక్కు పరిరక్షణ ప్రచార జాత"శుక్రవారం కావలికి చేరింది. ఈ జాతాకు సిపిఎం కావలి పట్టణ కమిటీ మద్దూరుపాడు క్రాస్‌రోడ్డు వద్ద ఘన స్వాగతం పలికి, బైక్ ర్యాలీతో పట్టణంలోకి ఆహ్వానం పలికింది. అనంతరం ఉదయగిరి బ్రిడ్జి కూడలిలో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఈ జాతా విశాఖపట్నంలో 29వ తేదీన ప్రారంభించారని, శుక్రవారం కావలికి చేరుకుందని తెలిపారు. ఈ జాతా ముఖ్య ఉద్దేశం విశాఖ ఉక్కు ప్లాంటును ప్రయివేటీకరణ చేయరాదని, ప్రత్యేక నిధులు కేటాయించి, స్టీల్ ప్లాంట్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తూ కావలికి చేరిందన్నారు. నెల్లూరులో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ జాతాకు నాయకత్వం వహిస్తున్న బి.గుర్రప్ప మాట్లాడుతూ విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అని ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖఉక్కు ప్లాంటు అని తెలియజేశారు. ఈ ప్లాంటుకు తక్కువ ధరలకు రైతులు భూములు ఇచ్చారని, వారి కుటుంబాల్లో ఉద్యోగాలు ఇస్తారని ఆశపడ్డారన్నారు. అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేదని, ఇప్పుడు ఉన్న ఉక్కు ప్లాంటును కేంద్రంలో పరిపాలిస్తున్న ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఉక్కు ప్లాంటును ప్రయివేటీకరణ చేయాలని తపన పడుతుందన్నారు. అందుకు రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తందానా అంటుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు ప్లాంటు ప్రయివేటీకరణ కాకుండా ఆపాలన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం ఉక్కు ప్లాంటును ప్రజామద్దతుతో పోరాటాలు చేసి సాధించుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వి.రామస్వామి, రామ్మోహన్ గౌడ్, బి.గుర్రప్ప, జి.శ్రీనివాస రావు, బి.మహేష్, వి.సోమేశ్, జాతా నాయకులతోపాటు స్థానిక నాయకులు పి.తిరుపాలు, కె.చెన్నయ్య, వి.బాబు రావు, కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పసుపులేటి పెంచలయ్య

పోలవరం నిర్వాసితుల జాతా..

ప్రజాశక్తి-కావలి : పోలవరం ప్రాజెక్ట్ కోసం ఇల్లు, వాకిళ్ళు, వదిలేసి త్యాగాలు చేసి, స్థలాలు, పొలాలు ప్రభుత్వానికి ఇచ్చేసిన నిర్వాసితులకు తక్షణం పరిహారం ఇచ్చి, ఆదుకోవాలని "పోలవరం నిర్వాసితుల పతాక యాత్ర " సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఈ పతాక యాత్ర కావలికి చేరుకుంది. ఈ సందర్భంగా జాతా నాయకులు దడాల సుబ్బారావు, లోతా రాములు, సీసం సురేష్‌లు మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల్లో ఎక్కువగా ఆదివాసీలు, గిరిజనులు ఉన్నారని తెలిపారు. 2006 సం. లో అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి పోలవరం ప్రాజెక్ట్ ను " రాష్ట్ర జీవనాడిగా ప్రకటించారన్నారు. కాని, డాం నిర్మాణానికి భూములు ఇచ్చిన నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా కేంద్రం ఇచ్చే నిధులను కేవలం ప్రాజెక్టు నిర్మాణం మాత్రమే చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం కాపర్ డాం నిర్మాణాన్ని చేపట్టడం, నిర్వాసితులకు మాత్రం పరిహారం ఇవ్వక పోవడం వల్ల గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



వారి బాధలను, ఇబ్బందులను నేటినుంచి నెల్లూరు జిల్లాలో జరుగుతున్న సిపిఎం 27వ మహాసభలలో చర్చించేందుకు, రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు అల్లూరి జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, కూనవరం మండలం, బొజ్జి రాయి గూడెం నుండి ఈ "పోలవరం నిర్వాసితుల సమస్యల పతాక యాత్రను ప్రారంభించామన్నారు. శనివారం నెల్లూరు నగరానికి చేరుకుంటామని తెలిపారు. కావలిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. పెంచలయ్య ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ జాతాలో జాతా సభ్యులు పులి సంతోష్, ఎం.నాగమణి, టి.శాంత కుమారి, వీరేయమ్మ పాల్గొన్నారు.

నంద్యాల జాతా..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నెల్లూరులో జరగనున్న సిపిఎం 27వ మహాసభలను జయప్రదం చేయాలంటూ జీపుజాతాగా బయలుదేరిన కడప జిల్లా నుంచి నంద్యాల నుండి నెల్లూరుకు బయలుదేరింది. సిపిఎం నాయకులు ఫిబ్రవరి1,2,3 తేదీలలో మహాసభలకు కడప జిల్లా జమ్మలమడుగు నుండి జిల్లా వ్యాప్తంగా 36 మండలాలలో నంద్యాల నుండి జీపు జాతాగా 30వ తేదీ బయలుదేరి శుక్రవారం రాత్రి బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మరణాంతరం రాష్ట్ర విభజన వల్ల స్టీల్ ప్లాంట్ పనులు ఆగిపోయాయన్నారు.కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించుకునేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాగరాజు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు, నంద్యాల, జి.చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కార్యదర్శి కడప, వి.అన్వేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుచ్చిరెడ్డిపాలెం పట్టణం, రూరల్ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.



లైన్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-దుత్తలూరు



ఉదయగిరి నియోజకవర్గంలో అనేక మండలాల్లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా అందరితో మంచిగా నడుస్తూ తోటి ఉద్యోగులకు అండగా నిలుస్తూ విధులు నిర్వహిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన అల్లం శ్రీహరి దంపతులను తోటి అధికారులు, ఉద్యోగులు సిఐటియు నాయకులు ఘనంగా సన్మానించి పదవి విరమణ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దుత్తలూరు, వరికుంటపాడు, ఉదయగిరి, సీతారామపురం, మండలాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన అల్లం శ్రీహరి పేరుప్రతిష్టలు సంపాదించారని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, దుత్తలూరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట సుబ్బయ్య, వరికుంటపాడు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కూదుద్ భాషా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీహరి, సీతారామపురం, సిబ్బంది పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన అవసరం

- పలుచోట్ల సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించిన అధికారులు


ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి

భారత రాజ్యాంగంపై కల్పించిన హక్కులపై ఎస్‌సి ఎస్‌టిలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహశీల్దార్ షాజియాబేగం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి శ్రీరాములు అధ్యక్షతన సివిల్ రైట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఫండ్స్ డైరెక్టర్ పివి రమణయ్య డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్‌సి ఎస్‌టిలకు కల్పించిన హక్కులను స్వేచ్ఛను వివరించారు. కార్యక్రమంలో ఎఎస్‌డబ్ల్యూఒ అధికారిణి ఆదిలక్ష్మి, ఆర్ఐ సురేంద్ర, పంచాయతీరాజ్ ఎఇ శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జగన్నాథం, విఆర్ఒ మాలకొండయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఖాధర్‌పూర్‌లో పౌర హక్కుల దినోత్సవాన్ని తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్, ఎంఇఒ-2 ధనలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు అన్నవరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నరసింహారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : పౌర హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి తమ హక్కులను కాపాడుకోవాలని నర్రవాడ ఎస్‌సి వసతి గృహ వార్డెన్ రామ్మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తెడ్డుపాడు ఎస్‌సి కాలనీలో పౌరహక్కులపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ గులాం, విఆర్ఒ నవీన్, సచివాలయం సిబ్బంది ఇసాక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అనుమసముద్రం గ్రామ సమీపంలోని గిరిజన కాలనీలో తహశీల్దారు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎస్ఐ సైదులు గౌరవ అతిథులుగా విచ్చేశారు. తహశీల్దారు శ్రీ రామకృష్ణ మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు ఎలాంటివి ఉన్న వెంటనే అర్జీ రూపంలో తమకు సమర్పిస్తే వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఆర్ఐ మస్తాన్ వలీ, సూపర్వైజర్లు కస్తూరి, విజయలక్ష్మి, విఆర్ఒ రాఘవులు, కార్యదర్శి భాషా, పోలీస్ సిబ్బంది, గిరిజన కాలనీ వాసులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని ఎస్‌టి కాలనీలో పౌర హక్కుల సదస్సు నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా అధికారులను ఎస్‌టికాలనీలో ఉండే సమస్యలను తెలియజేశారు. కాలనీలో ముఖ్యంగా మంచినీటి సమస్యను పరిష్కరించాల న్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంఇఒ, విద్యుత్ ఎఇ, ఆర్‌డబ్ల్యూస్ ఎఇ, వ్యవసాయాధికారి, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని వాశిలి గ్రామంలో శుక్రవారం ఎస్‌టి కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ చెలికా రమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ కల్పించిన హక్కుల ద్వారా స్వేచ్ఛ సమానత్వం వివక్ష లేని సమాజంగా అందరూ అభివృద్ధి చెందాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఎస్‌సి బాలుర హాస్టల్ వార్డెన్ పద్మనాభరెడ్డి, ఎస్ఐ శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ కొండయ్య, ఎంఆర్‌సి బ్రహ్మయ్య, విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయానికి రిటైర్డ్ పిఎస్ హెచ్‌ఎం యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాపిశెట్టి నరసింహులు రూ.21వేలు విలువ కలిగిన కంప్యూటర్‌ను బహూకరించారు. అనంతరం యుటిఎఫ్ మండల సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్ మోహనప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాధిక్ మాట్లాడుతూ జిఒ 117 వల్ల ప్రాథమిక పాఠశాలలు మునుగుడే ప్రశ్నార్థకమైందన్నారు. మండల యుటిఎఫ్ ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న పాపిశెట్టి నరసింహులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా కార్యదర్శి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ హిందూ పాఠశాలలను దాతలు, తన సొంత నిధులతో 60మంది విద్యార్థుల నుంచి 210 మంది విద్యార్థుల సంఖ్య పెంచి పాఠశాలకు పాపిశెట్టి నరసింహులు గుర్తింపు తీసుకొచ్చారని ఆమె కొనియాడారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కంప్యూటర్ దాత పాపిశెట్టి నరసింహులు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం వల్ల మనం ఈ స్థాయిలో ఉన్నామని, సంఘానికి ఎంత చేసినా తక్కువేనని ఆయన అన్నారు. మండల యుటిఎఫ్ అధ్యక్షులు వద్దిబోయిన వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలను రద్దు చేయడం తగదని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పాపిశెట్టి నరసింహులను యుటిఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వల్లి అహ్మద్, మహబూబ్ బాషా, కృష్ణయ్య, నాయబ్, గౌస్‌బాషా, పెన్షన్ సంఘం నాయకులు ఖాజామొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.


దాతను సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పాఠశాలల విలీనంపై నిరసన

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరులోని కోకావారి పాళెంలోని పాఠశాలల విలీనంపైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ117ను రద్దుచేసి, ప్రస్తుత ప్రభుత్వం పంచాయతీకి ఒక ఏర్పాటు చేయాలని తలచిన నేపథ్యంలో పక్కపక్కన ఉన్న ప్రైమరీ స్కూళ్లను విలీనం చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. అందులో భాగంగానే వింజమూరు పంచాయతీ పరిధిలోని కోకావారిపల్లి పాఠశాలల్లో ఉన్న 3,4,5 తరగతులను ఎఎ పాఠశాలలో కలపాలని అధికారులు నిర్ణయించారు. దానికి నిరసనగా శుక్రవారం కోకవారిపాలెం గ్రామస్తులు, విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కావున ప్రభుత్వ అధికారులు కొత్త జిఒను రద్దుచేసి పాత జిఒ ప్రకారం స్కూళ్లను ఉంచాలని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులందరూ కోరుతున్నారు.


నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు


ఘటనాస్థలంలో పరిశీలిస్తున్న ఎస్ఐ బొజ్జనాయక్

చట్టం అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రజలు తమ ఇష్టానుసారంగా చట్టాలను చేతిలోకి తీసుకోవడం నేరమని ఎస్ఐ బొజ్జ పేర్కొన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ వడ్డీపాలెం గ్రామంలో ఉన్న జీసస్‌క్రాస్ మందిరం ఆవరణంలో నిర్మాణంలో ఉన్న రూమును గ్రామస్తులు శుక్రవారం పగలగొట్టడంతో చర్చి సంఘ కాపరి జీవన్‌కుమార్, చర్చి వ్యవస్థాపకురాలు శారద పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ బొజ్జ సంఘటన స్థలాన్ని చేరుకొని గ్రామస్తులుతో మాట్లాడారు. చర్చికి ముందు భాగాన గ్రామానికి అవసరమైన నీటి బోర్ పంపును వేసి పైపులైను చర్చి పక్కనుండి తీసుకొని వెళ్లారని, ఆ పైప్‌లైన్‌పై రూమును శారద నిర్మించారని, మంచినీటి బోర్‌కి దగ్గర్లోనే చిన్నరూము నిర్మించుకొని ఉంటుండంగా ఆ రూము బాత్రూము అనుమానంతో గ్రామస్తులు నిర్మాణంలో ఉన్న రూమును పగలగొట్టారని, అలా చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తించడం చట్టరీత్యా నేరమని, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలకు బాధ్యులవుతారని, ఈ విషయమై గ్రామపెద్దలతో మాట్లాడుతున్నామని తెలియజేశారు. చర్చి వ్యవస్థాపకురాలు శారద మాట్లాడుతూ గ్రామస్తులు గురువారం రాత్రి తమతో మాట్లాడాలని గ్రామపెద్దలు పిలిచి ఇస్టానుసారంగా తమతో మాట్లాడారని, ఉదయం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టి వచ్చేసరికి నిర్మాణంలో ఉన్న రూమును గ్రామస్తులు పగలగొట్టారని, ప్రభుత్వం తమకు న్యాయం చేసి, రక్షణ కల్పించాలని తెలిపారు.

గుడ్లూరులో ఎర్రజెండా ఎగరేసిన 'రమణారెడ్డి'

ప్రజాశక్తి-గుడ్లూరు



ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరులో కామ్రేడ్ కొరిసిపాటి రమణారెడ్డి 1976లో తొలిసారిగా ఎర్రజెండా ఎగరవేసి సిపిఎంను పరిచయం చేశారు. 80యేళ్ల వయసు దాటినా.. ఇప్పటికీ.. ప్రజాశక్తి పేపరు ఇంటి దగ్గరే చదువుతున్నారు. తొలితరంలో గుడ్లూరులో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి, అనేక ప్రజాఉద్యమాలు నడిపి సిపిఎం అభివృద్ధికి కృషి చేశారు. పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయి భూపోరాటాలు నడిపారు. గుడ్లూరు మండలం నరసాపురంలో 100 గిరిజన కుటుంబాల వారికి ప్రభుత్వ భూములు పంపిణీ చేసి వారికి పట్టాలు వచ్చేంతవరకూ నిరంతరం పోరాటం చేపట్టారు. అనంతరం గుడ్లూరు, పొట్లూరు గ్రామాల్లో భూపోరాటాలు నడిపి ప్రజల్లో స్ఫూర్తి నింపారు. గుడ్లూరులో బిసికాలనీ, ఎంఎస్ఆర్ జూనియర్ గిరిజన కాలనీలో నివాసం ఉండడానికి వీలుగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు పోరాటాలు చేసి సాధించారు. వయసు మీదపడడంతో ప్రస్తుతం ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకుంటున్నారు. కామ్రేడ్ గుడ్లూరులో సిపిఎం అభివృద్ధి చెందడంలో రమణారెడ్డి ప్రత్యేకం. నెల్లూరులో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సభలకు వచ్చేందుకు సంసిద్ధం వ్యక్తం చేశారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనారోగ్యరీత్యా కామ్రేడ్ కొరిసిపాటి రమణారెడ్డిని ఇంటి దగ్గరే ఉంచేందుకు పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఆయన త్యాగాలను సిపిఎం సభ్యులు సానుభూతిపరులు గుర్తు చేసుకున్నారు. తొలితరం సిపిఎం నాయకులు కామ్రేడ్ రమణారెడ్డి సతీమణి వెంకటరత్నమ్మ అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. ఫిబ్రవరి 1వ తారీఖున సంస్మరణ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో భద్రత వారోత్సవాలపై స్థానిక ఎస్‌ఐ, ఎఎస్‌ఐ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 59వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన నిమిత్తం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఠాగూర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దొరస్వామిరెడ్డి, కరస్పాండెంట్ రమణారెడ్డి, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాదంలో తీవ్ర గాయాలతో పడిఉన్న వ్యక్తి

బైక్‌ను ఢీకొన్న కారు

- ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి బైకును ఢీకొన్న సంఘటన శుక్రవారం మండలంలోని జడదేవి సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామానికి చెందిన ఇత్తడి వసంతరావు దుత్తలూరు మండలం రాచవారపల్లికి వెళుతుండగా దుత్తలూరు నుంచి ప్రకాశం జిల్లా పామురికి వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి బైకును ఢీకొంది. బైక్‌పై వెళ్తున్న వసంతరావుకు తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్ సహాయంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అదుపుతప్పి కారు బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలం లోని కదిరినాయుడు పల్లి సమీపంలో నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై అదుపుతప్పి కారు బోల్తా పడిన ఘటన శుక్రవారం చోటు చేటుచేసుకుంది. చెన్నై నుండి ప్రొద్దుటూరు వెళ్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా 108 వాహనంలో బద్వేల్లోనే ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటికంభంపాడు గ్రామంలో ఆదివారం హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎస్ఆర్ న్యూరో కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపకులు ఆర్.వెంకట రమణారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి న్యూరో సర్జన్ డాక్టర్ దువ్వూరు దయాకర్ రెడ్డి, డాక్టర్ బి.సుధాకర్ రానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8 గంటలకు ఈ ఉచిత వైద్యశిబిరం ప్రారంభమవుతుందని మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'ప్రజలను మోసం చేస్తున్న టిడిపి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఎన్నికల సమయంలో ప్రజలకు టిడిపి నాయకులు సూపర్‌సిక్స్ పేరుతో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన అనంతరం హామీలను అమలు చేయలేమంటూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, ఇలా చేస్తే ప్రజలను మోసం చేసినట్టే అవుతుందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకలను కూటమిప్రభుత్వం తప్పకుండా అమలు చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1.13లక్షల కోట్లు అప్పులు చేసిన కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా వదిలిస్తే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉన్న సమయంలో నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికీ అందజేశారని, ఆయన తీసుకొచ్చిన గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో ప్రతి ఇంటికే ప్రభుత్వసంక్షేమ పథకాలు అందాయన్నారు. అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలోనే రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఆసరా, సున్నావడ్డీ లాంటి పథకాలను అమలు చేసి ప్రజలందరిని ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబునాయుడు ఈ సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతుందంటూ ఉపన్యాసాలు ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమీపించిన తరుణంలో ప్రతి సమావేశంలోనూ సూపర్‌సిక్స్ హామీలతో ఊదరగొట్టారని, ఆయన మాటలు నమ్మిన ప్రజలు గెలిచిన అనంతరం హామీలు అమలు చేయకపోవడంతో ఇదేమి ప్రభుత్వమంటూ విమర్శలకు దిగుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమం కన్నా మరెవరూ ఎక్కువగా ఇవ్వలేరని, చంద్రబాబు హామీలను నమ్మి మోసపోవద్దని జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో చేసిన హెచ్చరికలు ఇప్పుడు నిజమయ్యాయని గుర్తు చేశారు. 2014లో 600 హామీలిచ్చి వాటిని గాలికి వదిలేశారని, 2024లో సూపర్‌సిక్స్ హామీల అమలుకు ఎన్నో అవాంతరాలు చెబుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హామలన్నింటినీ నెరవేర్చేలా పోరాటాలు చేసేందుకు రాబోయే రోజుల్లో ప్రజలు వైసిపికి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, మేకపాటి విక్రమ్‌రెడ్డికి అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సిసెల్ మాజీ జిల్లా అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, ఆంద్రా సుబ్బారెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, పాలేటి వెంగళరెడ్డి, కల్పనారెడ్డి, తోడేటి మణి, చైతన్య తదితరులున్నారు.



మందులు అందజేస్తున్న అధికారులు

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని గుడినరవలో శుక్రవారం పశుఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది మాట్లాడుతూ ఈ శిబిరంలో పాడి పశువులకు, గొర్రెలు, మేకలకు పరీక్షలు నిర్వహించి, నట్టల నివారణకు ఉచితంగా మందులు అందజేశామన్నారు. అనంతరం పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి పోషకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఖాదర్ బాషా, ఖాజా మొహిద్దీన్, వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు, నాసిర్, మహేశ్వరీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తరగతి గదిని ఆకర్షణీయంగా రూపొందించడం ఎలా అనే అంశంపై జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక డివిజన్ నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ స్థానిక షాదీమంజిల్‌లో సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరిగుంటపాడు మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు తరగతి గదిని ఆకర్షణీయంగా రూపొందించడం ఎలా అనే అంశం, విశ్వం మనం అనే అంశాలపై శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలను అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సర్వశిక్ష నెల్లూరు వెంకటసుబ్బయ్య ప్రారంభిస్తారన్నారు. ఈ అంశాన్ని డాక్టర్ బ్రహ్మారెడ్డి జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు, విశ్వం మనం అనే అంశాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ జి.సుధాకర్ రెడ్డి శిక్షణ ఇస్తారన్నారు. కావున ఉదయగిరి డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.

'ఫీజుపోరు'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5వ తేదీన విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ కూటమి సర్కార్‌పై నిరసన గళం వినిపించేందుకు నిర్వహిస్తున్న ఫీజుపోరు కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆత్మకూరులోని మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఫిబ్రవరి 5న నిర్వహించనున్న వైసిపి ఫీజుపోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద పిల్లలకు పెద్ద చదువులు సాకారం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చారని, దాంతో నిరుపేదల ఇళ్లలో నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు ఎంతో మంది వచ్చారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆనాడు జగన్‌మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో తెచ్చిన సంస్కరణలన్నింటినీ నిలుపుదల చేశారని, నాడు - నేడు పనులు అటకెక్కాయని, వసతి దీవెన, విద్యాదీవెన నిలిపేసి డిగ్రీ, ఇంజనీరింగ్, డాక్టర్ చదువుల కలలను నీరుగార్చారన్నారు. నాలుగు త్రైమాసికాలుగా ఫీజు బకాయిలు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, మొత్తంగా రూ.3900 కోట్లు బకాయిలు పేరుకు పోయాయన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వం దిగిపోతూ రూ.2800కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిన చంద్రబాబు, మధ్యాహ్న భోజన బకాయిలు రూ.148 కోట్లు పెట్టి వెళ్లారని, వాటిని జగన్ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని తీర్చిందే తప్పా నిందలేస్తూ కూర్చోలేదన్నారు. ఇప్పుడు గద్దెనెక్కాక పెండింగ్ బకాయిలపై మాట్లాడుతున్న నాయకులు ఫీజు బకాయిలు వెంటనే చెల్లించకపోతే తగిన మూల్యం చెల్లించకతప్పదన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని, ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఎస్‌సిసెల్ మాజీ జిల్లా అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, ఆంద్రా సుబ్బారెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, పాలేటి వెంగళరెడ్డి, కల్పనారెడ్డి, తోడేటి మణి, చైతన్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తీసేయొద్దు..

ప్రజాశక్తి-దగదర్తి



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

3,4,5 తరగతుల విలీనంలో భాగంగా మండల పరిధిలోని అనంతవరం పంచాయతీకి చెందిన లయన్స్ నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను తీసేయొద్దంటూ గ్రామస్తులు శుక్రవారం ఎంఇఒ ఎం.భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కాలనీలో సుమారు 400 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అంతా ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వాళ్లమని, కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నామని వారు విన్నవించుకున్నారు. కాలనీలో 6 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాల పిల్లల ప్రస్తుతం 30 మంది ఉన్నారని రాబోయే విద్యా సంవత్సరానికి మరో 10 మంది పిల్లలు ఒకటవ తరగతిలో చేరుతారని తెలిపారు. ఒకటి నుంచి ఐదో తరగతి ప్రాథమిక పాఠశాల నడుస్తుందని ప్రస్తుతం బడిలో పిల్లలు చక్కగా చదువుకుంటు న్నారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాల ఉన్నది విలీనంలో భాగంగా 3,4 తరగతులను సున్నపుబట్టి గ్రామంలో పాఠశాలలో చేరుస్తున్నారని అధికారులు చెప్పడంతో కాలనీ నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. అంతేగాక నేషనల్ హైవే దాటాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. రోడ్డు దాటడం వల్ల పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కావున దయవుంచి కాలనీలోనే యథాస్థితికి పాఠశాల నిర్వహించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మంద సీనయ్య, నరేష్, ఎం.వెంకయ్య, ఎం.వెంకటరావు, ఎం.రమణయ్య, ప్రమీల, విజయమ్మ, మాధవ, భాగ్యమాతరలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి వెంకటేశ్వర్లు

100శాతం పింఛన్లు అందించాలి

ప్రజాశక్తి-దగదర్తి

100శాతం పింఛన్లు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు మండల ప్రజాపరిషత్ అధికారి వెంకటేశ్వర్లు తెలియజేశారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం చేపట్టనున్న పింఛన్ల కార్యక్రమాన్ని ప్రతిఒక్క అధికారి బాధ్యతగా తీసుకొని పంపిణీ చేయాలని సూచించారు. లేకుండా 100శాతం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

చెత్త సేకరణ వృత్తిదారులను గుర్తించాలి

ప్రజాశక్తి - నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, అట్టలు, ఇతర నిరుపయోగ వస్తువులను సేకరించి, మార్కెట్లో విక్రయించి జీవనం సాగించే వృత్తిదారులను గుర్తించి వారికి ఆర్థిక భద్రతను కల్పించేలా చర్యలు తీసుకో వాలని అదనపు కమిషనర్ నందన్ తెలియజేశారు. మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ను కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో శు క్రవారం నిర్వహించారు.అనంతరం సమావేశం నిర్వహించి అదనపు కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నమస్తే పథకం ద్వారా గతంలో 93 మంది భూగర్భ డ్రైన్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు ఐదు లక్షల విలువైన ఉచిత వైద్య సేవలు పొందే ఆయుష్మాన్ కార్డులను అందించామని తెలిపారు. ప్రస్తుతం నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య నోడల్ అధికారిగా, 30 మంది వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శుల బందం నూతనంగా సర్వేలు నిర్వహించనున్నారని తెలిపారు. సచివాలయాల పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయించుకునే వారి వివరాలను యాప్ ద్వారా నమోదు చేయించి, ఆ వత్తిలో కొనసాగుతున్న వారందరితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించను న్నామని వివరించారు. ఎక్కువ సంఖ్యలో వ్యర్థాలను సేకరించే వారికి ఉచిత వాహనాలను అందించి వారి కుటుంబ సభ్యులందరికీ ఉచిత వైద్య సేవలు అందించేలా ఆయుష్మాన్ కార్డులను అందజేస్తామని తెలిపారు. నిరుపేద ప్రజల జీవన భద్రతను మెరుగుపరిచేందుకు



మాట్లాడుతున్న అదనపు కమిషనర్ నందన్

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ కషి చేయాలని అదనపు కమిషనర్ ఆకాంక్షించారు. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ సాయి కష్ణ, శానిటేషన్ సూపర్వైజర్ నరసింహారావు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

తహశీల్దార్, విఆర్ఒలను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - సైదాపురం

సైదాపురం మండలం, కమ్మువారిపల్లి గ్రామానికి చెందిన గిరిజనులు ప్రభుత్వ భూమిలో 16 సంవత్సరాల నుండి నిమ్మ చెట్ల సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు.. సదరు భూమిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి పిటిషన్ పెట్టి అది ప్రభుత్వ భూమి అని అధికారులపై ఒత్తిడి తెచ్చి గ్రామంలోని గిరిజనులను పొలంలోకి ప్రవేశించకుండ్గా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురి చేయడంతో చేతికొచ్చిన పంట దక్కనివ్వకుండా నిమ్మ చెట్లు సాగు చేయ్యానికుండా ఎమ్మార్వో వీఆర్వో అడ్డుపడడంతో అదే గ్రామానికి చెందిన యాటగిరి శివయ్య, ఆత్మహత్యాయత్నం చేసుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అదే క్రమంలో రాష్ట్ర యానాదుల సంఘం అధ్యక్షుడు కల్లూరు పెంచలయ్య సైదాపురం మండలం కమ్మువారి పల్లి గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి అనంతరం సైదాపురం రెవిన్యూ కార్యాలయం


నినాదాలు చేస్తున్న దృశ్యం

ఎదుట గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూమిని కొంతమంది అగ్రకుల భూస్వాములకు మైనింగ్ లీజులు కొరకు ఎమ్మార్వో వీఆర్వో సహకరించి గిరిజనలను ఇబ్బందులకు గురి చేయడంతో యాటగిరి శివయ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది అందుకు కారణమైన ఎమ్మార్వో వీఆర్వో ను సస్పెండ్ చేయాలని గిరిజనులతో కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నెల్లూరు జిల్లా యానాదుల సంఘం అధ్యక్షులు గ్రామ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

ఏకోలు శీనయ్య గ్రామస్తుడు

మా సమస్యను తెలియజేయడం కొరకు ఎమ్మార్వో వద్దకు రాగా ఎమ్మార్వో మా మీద సైదాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించి రాపూర్ పోలీస్ స్టేషన్కు ఐదు రోజులు తిప్పి మమ్మల్ని నాన్న ఇబ్బందులకు గురి చేయడం జరిగింది

కుంభమేళాకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి నెల్లూరు

నెల్లూరు నుండి ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ కుంభ మేళాకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివద్ధి సంస్థ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సులు నెల్లూరు నుండి బయలుదేరి విజయవాడ, రాజమహేంద్రవరం, అన్న వరం, విశాఖపట్నం, పూరి, కోణార్క్, భువనేశ్వర్, కటక్,చండీపూర్, గయ, బుద్ధగయ, కాశీల మీదుగా కుంభమేళా జరిగే ప్రయోగ్ రాజ్ కు చేరుకుంటాయ న్నారు. తిరుగు ప్రయాణంలో ప్రయోగరాజ్ నుంచి శ్రీకూర్మం, అరసవెల్లి, విశాఖపట్నం, విజయవాడ మీదుగా నెల్లూరుకు వస్తాయన్నారు. కుంభమేళాకు వెళ్లే ఈ ప్రత్యేక బస్సులు ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 6 గంటలకు నెల్లూరులోని శ్రీరాజరాజేశ్వరి ఆలయం వద్ద నుండి బయలుదేరి ఫిబ్రవరి 18వ తేదీ తిరిగి నెల్లూరు చేరుకుంటాయన్నారు. ఇందులో పెద్దలకు రూ. 25 వేల రూపాయలు, పిల్లలకు రూ 22,500 రూపాయలు ఛార్జీగా వారు పేర్కొన్నారు. అల్పాహారం, భోజనం ఖర్చులు ఎవరికి వారే భరించాలన్నారు. ఇతర వివరాలకు డివిజనల్ మేనేజర్ 9848007024 ను సంప్రదించాలన్నారు.

శ్రీ జ్వాలాముఖి సన్నిధిలో హై కోర్టు జడ్జి సుమలత..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం వరిగొండ దేవలాలమిట్ట ప్రాంతంలో వె లసిన శ్రీ జ్వాలాముఖి అమ్మవారిని కర్ణా టక హై కోర్టు (బెంగళూరు) న్యాయమూర్తి (జడ్జి) చిల్ల కూరు సుమలత, వెంకటేశ్వర్లు దంపతులు ఆదివారం ద ర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివద్ధి ప్రతి నిధి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి) జడ్జి సుమలతకు స్వాగతం ప లికారు. అనంతరం దేవాదాయ, ధర్మదాయ శాఖ ఎగ్జి క్యుటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు బొ డ్డుపల్లి శ్రీనివాసన్ శర్మ, బొడ్డుపల్లి మోహన్ కష్ణలు ప్ర త్యేక పూజలు చేసి జడ్జి సుమలతకు తీర్థప్రసాద విని యోగాలను అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలు అందజేశారు. తీర్థప్రసాదాలు అందజేశా రు. ఆలయానికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు, అ ర్చకులు ఆలయ మర్యాదలు పాటించారు. మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అర్చకులు శ్రీని వా సన్ శర్మ, మోహన్ కష్ణలు వేద మంత్రోచ్చారణల మ ధ్య పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల





నేటి నుంచి చెడుగుడు పోటీలు

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని పెమ్మారెడ్డి పాలెం పంచాయతీ సంగాయపాలెం గ్రామంలో శనివారం నుంచి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో చెడుగుడు పోటీలు నిర్వహి స్తున్నట్లు అంబేద్కర్ యూత్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు 100 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందిస్తామని తెలిపారు. గ్రామస్తులందరూ ఈ పోటీలను తిలకించి జయప్రదం చేయాలని వారు కోరారు.

నేడు పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని 15 పంచాయతీలలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఉదయం ఐదు గంటల నుంచి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ నగేష్ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు మండలంలో 7049 పెన్షన్లకు గాను 29962000 నగదును పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.


అదనపు కమిషనర్ నందన్

ప్లానింగ్ కార్యదర్శులు ఆక్రమణలను గుర్తించండి

ప్రజాశక్తి -నెల్లూరు

వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలోని ఆక్రమణలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష సమా వేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్లానింగ్ కార్యదర్శులు విధులను ప్రణాళికాబద్ధంగా నిర్వర్తించాలని సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణలకు గురైన నగరపాలక సంస్థకు చెందిన స్థలాలను గుర్తించి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం పై లేఅవుట్ యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తమ పరిధిలోని షాపులకు సంబంధించి అడ్వర్టైజ్మెంట్ టాక్స్ వసూలు చేయాలని, వార్డ్ కు పరిధికి సంబంధించి ప్లాన్లు వెంటనే తయారు చేయాలని ఆదేశించారు. డి.సి.పి. పద్మజ, ఏ.సీ.పి.వేణు, ప్రకాష్, సర్వేయర్లు, సూపరింటెండెంట్ పద్మ, టీ.పీ.బి.ఓ.లు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-నెల్లూరు


లింగ నిర్ధారణ పరీక్షలను బహిరంగపరచడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.సుజాత అన్నారు.

శుక్రవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు కొరకు జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ మాట్లాడుతూ పిసి పి ఎన్ డి టి చట్టం (ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్) ప్రధాన లక్ష్యం లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడం, భ్రూణహత్యలను తగ్గించడమేనని అన్నారు. పురుషులు, మహిళల నిష్పత్తిని సమతుల్యం చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో లింగ నిష్పత్తి ప్రతి 1000 బాలుర కు 1011 బాలికలు ఉన్నారని, రాష్ట్ర%శీ%లో జిల్లా నాల్గవ స్థానంలో ఉన్నదన్నారు. జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్టానికి లోబడి తమ స్కానింగ్ కేంద్రాలు నిర్వహించుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లోను లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, చట్ట నియమనిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో జిల్లాలో స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మికంగా “డెకోయ్ ఆపరేషన్” లు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశ%శీ%లో కమిటీ సభ్యులు డా.సర్దార్ సుల్తానా, డా.సి హెచ్ కిరణ్, అనాటమీ అసిస్టంట్ ప్రొఫెసర్ స్వర్ణ రెడ్డి, డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.ఎల్ దయాకర్, ఎన్ జి ఓలు జి. కవితరెడ్డి, ఐ. శ్రీనివాసరావు, కె. కుసుమకుమారి ఉన్నారు.

నేటి నుంచే మహాసంబ్రంభం..

సిపిఎం మహాసభలకు సర్వం సిద్ధమైంది.. నేటి నుంచి మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలకు నెల్లూరు నగరం ముస్తాబైంది. ఈ మహాసభలలో పాల్గొనే ప్రతినిధులకు ఆతిథ్యం ఇచ్చేందుకు ఆహ్వాన సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర నలుమూలల నుంచి సిపిఎం నాయకులు, ప్రతినిధులకు సాదర స్వాగతం పలికారు. నగరంలోని ప్రధాన కూడళ్లు ఎరుపెక్కాయి. సిపిఎం కార్యాలయం విద్యుత్ వెలుగులతో కాంతిలీనుతోంది. మహాసభలు జరిగే అనిల్ గార్డెన్ పరిసర ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తయారయ్యాయి. నాలుగు దశబ్ధాల తర్వాత నెలూరులో జరుగుతున్న మార్క్సిస్టుల మహోత్సవాలకు కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, నగర ప్రజలు తమ తమ స్థాయిల్లో స్వాగతం పలుకుతున్నారు.


అనిల్ గార్డెన్ వద్ద స్వాగత ఏర్పాట్లు


ప్రతినిధుల సభ వేదికను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వర్లు, వి. వెంకటేశ్వర్లు




ముత్తుకూరు గేటు చేపల మార్కెట్‌వద్ద అరుణ పతాకాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిన కార్మికులు


హరనాథపురం సెంటర్‌లో అరుణ పతకాల రెపరెపలు


మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహం వద్ద ఏర్పాట్ల దృశ్యం

ఎంపిపి పాఠశాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కందుకూరు

వలేటివారిపాలెం మండలం, పోలినేని పాలెం గ్రామం ఎస్సీ మాదిగ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పోలినేని పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం తక్షణం నిలుపుదల చేయాలని ఎస్ఎంసి చైర్మన్ గాజులవర్తి సౌజన్య కోరారు.ఈ మేరకు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం శుక్రవారం ఇచ్చారు. సౌజన్య మాట్లాడుతూ ఆ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను పోలినేనిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో విలీనం చేసే ప్రక్రియను నిలుపుదల చేయాలన్నారు. ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేయటం వలన చిన్నపిల్లలు అక్కడికి వెళ్ళడానికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని సబ్ కలెక్టర్ హామీనిచ్చారు.